మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 2 జూన్ 2024 పేజీలు 8


# మండలిలో గెలుపెవరిది?



- అత్యధిక ఓట్లు బిఆర్‌యస్‌వే
- సర్కార్ మారడంతో జంప్ జిలానీలు
- విజయంపై కాంగ్రెస్‌లో చర్చ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** కసిరెడ్డి నారాయణరెడ్డి రాజీనామాతో జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితాలు నేడు వెలువడనున్నాయి. టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఉప ఎన్నికలు నిర్వహించారు. ఎమ్మెల్సీగా కాంగ్రెస్ తరపున మన్నె జీవన్‌రెడ్డి, టిఆర్‌యస్ తరపున నవీన్‌రెడ్డిలు పోటీ పడ్డారు. బిజెపికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు పెద్దగా లేకపోవడంతో ఆ పార్టీ అభ్యర్థిని నిలబెట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొట్టమొదటి ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కావడంతో ఈ ఎన్నికలు ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. టిఆర్‌యస్ ప్రభుత్వంలో కసిరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఆ పార్టీ బలం 1039 ఓట్లు. ఇప్పుడు కాంగ్రెస్

మిగతా 2లో

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా కలెక్టర్ జి.రవినాయక్





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** నేడు జరుగ నున్న మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్ కు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ తెలిపారు. శనివారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లు రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం 8 గంటలకు మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమవుతుంది. కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6:30 కల్లా కౌంటింగ్ కేంద్రంలో రిపోర్టు చేస్తారు. కౌంటింగ్ టేబుల్స్ వద్ద కేటాయింపు చేసిన కౌంటింగ్ సిబ్బంది ఉదయం ఎనిమిది గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించాల్సి ఉంటుందని అన్నారు.

మిగతా 2లో

# సినీఫక్కీలో రేషన్ బియ్యం ఆటో పట్టివేత

- వనపర్తి నుండి కల్వరాల రైస్ మిల్లుకు అక్రమంగా తరలింపు?
- పక్కా సమాచారంతో 20 కి.మీ వెంబడించి పట్టుకున్న సీసీఎస్, ఎస్‌బీ పోలీసులు






**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో కొందరు ఏజెంట్లను నియమించుకుని రేషన్ డీలర్ల నుంచి సేకరించిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించి వీపనగండ్ల మండలం కల్వరాల సమీపంలోని ఓ రైస్ మిల్లుకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం ఆటోను శనివారం వనపర్తి సీసీఎస్, ఎస్‌బీ పోలీసులు పక్కా సమాచారంతో దాదాపు 20 కి.మీ దూరం ఆటోను వెంబడించి వనపర్తి, రేమద్దుల మధ్య ఆటోను పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే... పానుగల్ మండలం శాఖాపూర్ గ్రామానికి చెందిన గుజ్జల సురేందర్ అనే వ్యక్తి వనపర్తిలో పదహైదున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టీఎస్ 32 టీ 3888 నంబర్ గల ఆటోలో రవాణా చేస్తుండగా పోలీసులకు సమాచారం రావడంతో ఆటోను వెంబడించి, రేమద్దుల గ్రామ సమీపంలో పట్టుకుని వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వనపర్తి పట్టణం నుంచి గత కొన్ని రోజులుగా కొందరు రేషన్ బియ్యాన్ని సేకరించి కల్వరాల సమీపంలోని ఒక రైస్ మిల్లుకు తరలించి ఆ రైస్ మిల్లు నుంచి పెద్ద మొత్తంలో పీడీఎస్ బియ్యాన్ని సేకరించి సీఎంఆర్ కు అప్పగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల సివిల్ సప్లయ్ కార్పోరేషన్ కురైస్ మిల్లర్లు బకాయిపడిన బియ్యం ను వెంటనే చెల్లించాలని కలెక్టర్ ఒత్తిడి తీసుకురావడంతో పెద్ద మొత్తంలో రైస్ మిల్లర్లు కొందరు అక్రమ మార్గాన్ని ఎంచుకోవడం మార్కెట్లో నాణ్యత లేని రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి సివిల్ సప్లయ్ కార్పోరేషన్‌కు అప్పగిస్తున్నట్లు తెలుస్తుంది. వనపర్తి పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన ఆటోను పరిశీలించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ నందకిషోర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ జయన్న తెలిపారు. పట్టుబడిన రేషన్ బియ్యాన్ని వనపర్తి ఎంఎల్‌ఎస్ పాయింట్‌కు తరలించి ఆటోను పోలీసులకు అప్పగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉంటే వనపర్తి పట్టణంలోనే రేషన్ బియ్యం ఆటోను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రతిపాదనలకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ప్రతిపాదనలకు అనుగుణంగా పనులను నాణ్యతతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం గద్వాలలోని గంజిపేట

మిగతా 2లో




సూర్య
www.suryaa.com
ఆదివారం
2 జూన్ 2024

## మండలిలో గెలుపెవరిది?

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారీఎత్తున వలసలు రావడంతో బిఆర్‌యస్‌కు గట్టి షాక్ తగిలినట్లు అయింది. మొత్తం ఎమ్మెల్సీ పరిధిలో 1445 మంది ప్రజా ప్రతినిధులు ఓటర్లుగా ఉన్నారు. ఇందులో బిఆర్‌యస్‌కు 1039, కాంగ్రెస్‌కు 241, బిజెపికు 119, ఇతరులు 46 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 896 మంది ఎంపిటిసిలు, 82 మంది జడ్‌పిటిసిలు, 451 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, 16 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. వీరంతా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో ఓటు వేశారు. పోలింగ్ అనంతరం కొద్దిరోజుల విరామం తర్వాత నేడు ఆదివారం మహబూబ్‌నగర్‌లో ఓట్ల లెక్కింపు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రవి నాయక్ కౌంటింగ్ సిబ్బందితో సమావేశం అయి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. కౌంటింగ్ జరిగేందుకు వీలుగా 5 టేబుళ్ళను ఏర్పాటు చేశారు. అయితే కాంగ్రెస్ బిఆర్‌యస్ అభ్యర్థులు మేమే గెలుస్తాము అనే ధీమాలో ఉన్నారు. చివరికి శాసన మండలిలో గెలుపు ఎవరిదో అని సర్వత్ర ఉత్కంఠత నెలకొంది.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం 7.30 గంటలకు స్ట్రాంగ్ రూమ్ తెరిచి బ్యాలెట్ బాక్సులు తీసుకువస్తారు . కౌంటింగ్ టేబుల్స్ వద్ద ఏ టైం కి చేసిన కౌంటింగ్ సిబ్బంది ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యతా క్రమం ప్రకారం ఓటర్లు ఓటు వేస్తారు. కాబట్టి కౌంటింగ్ లో భాగంగా మొదట ప్రారంభ లెక్కింపు చేపడతారు . కౌంటింగ్ కోసం ఐదు టేబుల్ లను ఏర్పాటు చేశారు . ప్రారంభం లెక్కింపులో మొత్తం 10 పోలింగ్ కేంద్రాల్లో 17 నమోదైన ఓట్లను, వచ్చిన బ్యాలెట్ పేపర్లను లెక్కిస్తారు అనంతరం మొత్తం చెల్లుబాటు అయిన ఓట్ల సంఖ్య ఆధారంగా గెలుపు కోసం కావలసిన కోటాను నిర్ధారిస్తారు. ప్రారంభ లెక్కింపు అనంతరం మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగుతుంది. మొదటి ప్రాధాన్యత ప్రకారం ప్రతి అభ్యర్థి సాధించిన ఓట్లను లెక్కించి , మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ఎవరైనా అభ్యర్ధి కోటాకు సరిపడు ఓట్లను సాధించినట్లయితే అభ్యర్థి గెలుపొందినట్లుగా ప్రకటిస్తారు. ఏ అభ్యర్థికీ కోటాకు కావలసిన ఓట్లు రానట్లయితే ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టి తదుపరి ప్రాధాన్యత క్రమం ఆధారంగా ఓట్ల లెక్కింపు జరుపుతారు. ఈ ప్రక్రియఏదేని అభ్యర్థి కోటాను సాధించేవరకు చేపడతారు. ఏ అభ్యర్థికీ కోటా రానట్లయితే చివరికి మిగిలిన అభ్యర్థి గెలుపొందినట్లుగా ప్రకటిస్తారు. కౌంటింగ్ ఏజెంట్ సమక్షంలో కౌంటింగ్ జరుగుతుందని అన్నారు.జిల్లా ఎన్నికల అధికారి పాటు ఏ.అర్. ఓ ఎస్.మోహన్ రావు అన్నారు.

## ప్రతిపాదనలకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మోమిన్ మొహల్లా ఉన్నతపాఠశాలల్లో చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మోమిన్ మొహల్లా పాఠశాలలో ఇదివరకే టాయిలెట్స్ ఉండగా కొత్తగా నిర్మించడం దేనికని అధికారులను ప్రశ్నించారు. పలు తరగతి గదుల పైకప్పు వర్షాకాలంలో కారే పరిస్థితులు ఉండడంతో వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు చేయకపోవడానికి కారణమేంటని అధికారులను ప్రశ్నించారు. ఆయా పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించకుండా కార్యాలయాల్లో కూర్చుని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారా అని ఇంజనీర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనవసరమైన ప్రతిపాదనలు చేసిన సంబంధిత అధికారికి మెమో జారీ చేయాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి మిగిలిన పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ విజయ్ కుమార్, మున్సిపల్ డిఈ సందీప్, ఏఈలు, తదితరులు ఉన్నారు.

## సెర్మోనియల్ గార్డ్ ఆఫ్ అనర్ రిహార్సల్స్ నిర్వహించిన సాయుధ పోలీస్ బలగాలు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యంలో సాయుధ పోలీస్ బలగాలు సెర్మోనియల్ గార్డ్ ఆఫ్ అనర్ రిహార్సల్స్ నిర్వహించడం జరిగింది. అలాగే ఆర్ఎస్ఐ శివశంకర్ పరేడ్ కమండర్ గా నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, సాయుధ పోలీసు బలగాలు, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు పల్లె ప్రజల ఐక్యతను చాటుతాయి

**- కోట మైసమ్మ ఆశీస్సులతో వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా**
**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి - మామిడిమాడలో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు**







**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కోట మైసమ్మ ఆశీస్సులతో వనపర్తి ప్రజల ఆకాంక్ష మేరకు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని,గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే పండుగలు పల్లె ప్రజల ఐక్యతను చాటుతాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం ఖిల్లా ఘణపురం మండలం మామిడిమాడ గ్రామంలో నిర్వహించిన కోట మైసమ్మ ఉత్సవాల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మ వారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డోలు, డప్పులు, పోతురాజుల వేషాధారణతో భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామస్తులు అందరు ఐక్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు తనకు సహకరించి ముందుకు నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రావు, సాయిచరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

**- తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర్తపు మురళి**




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పట్టణంలోని స్థానిక అయ్యప్ప కొండపై శివ మార్కండేయ దేవాలయంలో శనివారం నాడు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మొదటి విడత పర్యటనలో భాగంగా మహబూబ్ నగర్ విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు కామర్థపు మురళి మాట్లాడుతూ పద్మశాలీలు ఐక్యతతో కలిసి నడిస్తేనే అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావం పెంపొందించుకోవాలని పేదరికంలో ఉన్న తోటి పద్మశాలి కుటుంబాలకు చేత అందించాలన్నారు. మహబూబ్ నగర్ లో కీర్తిశేషులు మచ్చ ప్రభాకర్ రావు 33 జిల్లాలను ఏకతాటిపై తీసుకొచ్చి ఘనత మచ్చ ప్రభాకర్ రావు అని అన్నారు. శివ మార్కండేయ గుడి నిర్మాణం చేయడం ఎంతో గొప్ప అని మానవసేయే మాధవసేవ అని అన్నారు.ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అప్పం అనంతరాములు, పానుగంటి బాలరాజ్, జన్ను రామచంద్రయ్య, బిజ్జా శంకర్, దాసు వెంకటేష్, కోడి సుకుమార్ ,పల్నాటి తారకం, సత్యనారాయణ, రాజశేఖర్, వెంకటేష్, నీలి కిషోర్, వాసిరాజు, మచ్చవాణి, రేణుక, ఉమాదేవి, పద్మశాలి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్**



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ కావలి శివకుమార్ అన్నారు. శనివారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. భారత రాష్ట్ర సమితికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అలాంటివి మానుకోవాలి అన్నారు. ఏవైనా ఆరోపణలు చేస్తే తెర వెనక ఉండి చేయొద్దని ఆధారాలతో పాటు తెర ముందుకు వచ్చి నిరూపించాలని ఉన్నారు. తమ ఎమ్మెల్యే రంగారెడ్డి గూడ గ్రామంలో 15 వేల టిప్పర్ల మట్టిని అక్రమంగా తరలించారని ఆరోపించడం సరైనది కాదని, 15 వేల ట్రిప్పుల మట్టిని తరలించకుంటే ముక్కు భూమికి రాస్తారా అని అన్నారు. ఎమ్మెల్యే పై ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని లేనిపోని నిందలు మోపడం సరైనది కాదని అలాంటివి మానుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాజాపూర్ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేద్దాం




**పానగల్ (మేజర్‌న్యూస్):** మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేద్దామని ఎంపీడీవో కోటేశ్వర్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి బడిబాట సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు, జూన్ 3 నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం కొనసాగుతుందని గ్రామాలలో ప్రజాప్రతినిధులు యువత బడిబాట కార్యక్రమంలో పాల్గొని బడి ఈడు కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలని కోరారు, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ బడుల బలోపేతం కోసం అమ్మ ఆదర్శ పాఠశాల అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మౌనిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహ కాన్ని సద్వినియోగం చేసుకుంటూ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపే తం చేసుకోవాలని కోరారు, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ డిప్యూటీ తహసిల్దార్ అశోక్, ఏపీఎం సక్రనాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతులకు బయలుదేరిన పిఓడబ్ల్యు ప్రతి నిధులు




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** ఈనెల 2,3 తేదీలలో సూర్యాపేటలో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదం కై ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచినాయకులు ప్రతినిధులతో నారాయణపేట జిల్లా (పిఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు శారద, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కార్యదర్శి సౌజన్య, సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి జిల్లా నాయకురాలుమంజుల,సరళ,లక్ష్మి ,కృష్ణవేణి ,శాంతమ్మ, లలిత,రాధమ్మ,చంద్రకళ తో పాటు ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు బయలుదేరారు.

## పేదింటి ఆడబిడ్డ చదువుకు అండగా నిలిచిన ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన శేఖర్ కూతురు ప్రజ్ఞ పై చదువుల కోసం ఉప్పల చాటబుల్ ట్రస్ట్ అధినేత, తలకొండపల్లి జెడ్పిటిసి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ను ఆశ్రయించారు. ఆర్థిక ఇబ్బందులతో ప్రజ్ఞ పై చదువులు చదివించలేకపోతు న్నానని, ఆదుకోవాలని వెంకటేష్ ను కోరారు, వెంటనే స్పందించిన ఆయన హైదరాబాదులోని ఆకాష్ జూనియర్ (ప్రైవేట్) కళాశాల యాజమాన్యంతో మాట్లాడి కళాశాలలో చేర్పించారు, తన బిడ్డ పై చదువుకు సహకరించిన ఉప్పల వెంకటేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, ఉపాధ్యక్షుడు నాగరాజు, భాస్కర్ ,రాజేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నాటు సారా తయారీదారులపై కేసు నమోదు



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని తెల్లరాళ్ళప ల్లితండా, శాఖపూర్ తాండా, కిష్టాపూర్ తాండాలలో అక్ర మంగా నాటు సారా తయారుచేసి విక్ర యిస్తున్న 15 మంది పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ సంధ్యారాణి తెలిపారు. సిఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తండాలలో దాడులు చేపట్టగా 15మంది నాటు సారా విక్రయిస్తు దొరికారని తెలిపారు. 15 మందిని పానగల్ తహసిల్దార్ ముందు బైండోవర్ చేయగా రూ. లక్ష సొంత పూచికత్తు పై తాహసిల్దార్ 15 మందిని విడుదల చేశారని తెలిపారు, గ్రామాలలో ఎవరైనా నాటు సారా విక్రయిస్తే కఠిన మైన చర్యలు తప్పవని సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు, కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ రాజు కురుమూర్తి మన్యం ఆంజనేయులు రాధిక పాల్గొన్నారు.

## కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్‌ను ఉపయోగించుకొండి

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు






**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు ఆవరణలో శనివారం రాష్ట్రన్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ 08.06.2024 రోజున జరగబోయే రెండవ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోలీస్ అధికారులను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుంచి లోక్ అదాల త్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యాయని, మన జిల్లాలో రాజీ కుదుర్చుకునే కేసులు 8287 కేసులు ఉన్నాయని, ఈ నెల 8న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యే విధంగా పోలీస్ అధికారులు, న్యాయశాఖ అధికారులు కలిసి పనిచేయాలని ఆదేశించారు. ఇరు పార్టీలు రాజీ కావడం వల్ల సమయభావము డబ్బు తగ్గుతాయని కక్షలు, కార్పణ్యాలు నశిస్తాయని, ఇరువర్గాల వారు సంతోషంగా ఉంటారని దీనివల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. పోలీస్ అధికారులు ఇరు వర్గాల వారికి నచ్చజెప్పి రాజీకుదురుచుకునే విధంగా చూడాలని కోరారు. ఎక్సైజ్, విజిలెన్స్ ఎలక్ట్రిసిటీ, అధికారులతో మాట్లాడుతూ కాంపౌండింగ్ అయ్యే కేసులు అన్ని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు. జూన్ 8న జరగబోయే రెండవ జాతీయ లోక్ అదాలత్ ని విజయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ జి సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి మౌనిక, మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే మమతా రెడ్డి, రెండవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్ శ్రీనిధి, జిల్లా పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది దేవిక, కేశవరెడ్డి పాల్గొన్నారు

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### - విద్యారంగ సమస్యలపై మండల విద్యాశాఖాధికారికి వినతి



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దేగ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం అచ్చంపేట మండల విద్యాశాఖాధికారి కి పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ జరుగుతుందని, ఎలాంటి అనుమతి లేకుండా ఏటా 20 నుంచి 30% ఫీజులను యాజమాన్యాలు పెంచుతూ వెళు న్నాయన్నారు, అడ్మిషన్ ఫీజు పుస్తకాలు విద్యాసామగ్రిని కొనుగోలు చెయ్యడం విద్యా హక్కు చట్టం ప్రకారం నేరం, కానీ దానికి విరుద్ధంగా ఇష్టం వచ్చినట్లుగా ఎవరికి వారు యమునా తీరు అన్నటుగా నియమాలు పెట్టుకొని సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు పెను బారంగా మారి వారి పిల్లల చదువులపై బారం పడుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యా సంవత్సరం ప్రారంభ కాక ముందే అధిక ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థలపై కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణ కొరకు అగ్నిమాపక సామగ్రిని అందుబాటులో ఉంచలేకపోతున్నారు, 2009 విద్యకు చట్టం ప్రకారం ప్రతి పాఠశాల యాజమాన్యం ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో పెట్టాలి కానీ ఇవేవీ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రతి కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలో 25 శాతం సీట్లను బీసీ, ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు కేటాయించి ఉచిత విద్యను అందించాలన్నారు, విద్యాశాఖ అధికారులు ప్రవేటు పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు రాముయాదవ్. రమేష్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా పాలెం అభయ హనుమాన్ జన్మదిన ఉత్సవాలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాలెం గ్రామం వ్యవసాయ కళాశాల ముందున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జన్మదిన ఉత్సవాలు శనివారం నాడు వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులువెల్దండ సురేష్ తెలిపారు.పాలెం అగ్రికల్చర్ ప్రధాన రోడ్డు పక్కన గల శ్రీ అభయాంజనేయ స్వామి అత్యంత శక్తివంతుడని, భక్తుల కోరిన కోరికలు శీఘ్రంగా నెరవేర్తాయని భక్తుల నమ్మకమన్నారు. ప్రతి అమావాస్య రోజు విశేషంగా భక్తులు ఇక్కడ నిద్రించడం సంతానం పొందుటకు విశేషంగా భక్తులు వస్తారని తెలిపారు. గ్రహదోష పరిహారము పొంది వివాహం కాని వారు సంతానం కాని వారు ఉన్నత విద్య ,కళ్యాణ ప్రాప్తి కొరకు భక్తులు అమావాస్య రోజులలో అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు. ప్రతి ఆదివారం ఆలయ ఆవరణలోని దేవతా వృక్షాలకు తెల్ల జిల్లేడు బిల్వం ఉసిరి వేప జమ్మి రావి చెట్టు వృక్షాలకు ప్రత్యేకంగా అభిషేకాలు పూజలలో అధికంగా భక్తులు పాల్గొంటారని అన్నారు.ఉదయకాలంలో పంచామృత అభిషేకం, తమలపాత్ర ఆకు పూజ, సింధూర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో 21 ఫీట్ల హనుమాన్ విగ్రహం ఉందన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో అష్టోత్తర పూజా, మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, స్వామివారికి అభిషేకము సామూహికంగా భక్తులచే నిర్వహించారు. ఆలయ ఆవరణలోపల్లకి సేవ, డోలోత్సవం కార్యక్రమం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పాటు మధ్యాహ్నం అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.ఈయొక్క కార్యక్రమంలో ప్రధాన అర్చకులు విట్టల్, రఘునందన్ రావు, అదేవిధంగా కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి,డాక్టర్ పి.గోపాల్, గాడి సురేందర్, నాగేష్, మండల పరిషత్ అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ గౌడ్, గోపాలస్వామి, బండారు జగదీష్ కుమార్, గుంటి వినయ్, దినేష్ బాలకృష్ణ లక్ష్మణ్, మరియు భక్తులు ,మహిళలు,ఈ కార్యక్రమంలోభక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు

## 2 లక్షల 50 వేల రూపాయలు ఎల్ ఓ సి అందజేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన వేముల గీత కుటుంబానికి హైదరాబాదు లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి 2,50,000 ఎల్ఓసిని అందజేశారు గ్రామానికి చెందిన మద్ది శంకర్ గౌడ్ అత్తమ్మ వేముల గీత ఆరోగ్యం బాగాలేక నిమ్స్ హాస్పిటల్లో చికిత్స చేయించుకున్నారని ఈ విషయాన్ని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి ఎల్ఓసిని మంజూరు చేయించారని తెలిపారు ఎల్ఓసిని ఆమె కుమారునికి అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచాల ఎల్ల గౌడ్ ప్రవీణ్ కుమార్ రాచాల ధర్మారెడ్డి తదితరులు ఉన్నారు

## ఉద్యమకారులకు మరియు ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు సన్మానం : ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం అచ్చంపేట పట్టణంలో తెలంగాణ ఉద్యమకారులకు మరియు అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. శనివారం ఎమ్మెల్యే స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమకారులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రేపు అచ్చంపేట పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం సమయం 8:00నుండి 12:00వరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో కార్యక్రమాల్లో భాగంగా అచ్చంపేట పట్టణంలో ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఉంటుందని కాబట్టి అచ్చంపేట నియోజకవర్గంలోని ఉద్యమకారులు అమరవీరుల కుటుంబ సభ్యులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## నాణ్యమైన విత్తనాలను అందించాలి

### - వ్యవసాయ అధికారిని మంజుల



**వెల్దండ :** నాణ్యమైన విత్తనాలు ఎరువులను అందించాలని వ్యవసాయ అధికారిని మంజుల. స్థానిక ఎస్సై రమేష్ అన్నారు శనివారం మండల కేంద్రంలో. బైరాపూర్. అజిలాపూర్. ఎరువుల డీలర్ల షాపులను వ్యవసాయ. పోలీస్‌ల ఆధ్వర్యంలో అకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా డీలర్లకు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల సంతకాలు బిల్లుపై తీసుకొని ఖచ్చితంగా రసీదు ఇవ్వాలని. స్టాక్ రిజిస్టర్ నందు స్టాక్ వివరాలు ప్రతి రోజు నమోదు చేయాలని. బ్లాక్ బోర్డు పైన విత్తన రేట్లు మరియు స్టాక్ వివరాలు నమోదు చేయాలని. విత్తనాలు ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని. వారు సూచించారు. రైతుల నుండి అధిక ధరలు తీసుకుంటే శాఖా పరమైన చర్యలు ఉంటాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్. భాస్కర్. కృష్ణారెడ్డి. నాగేష్ పాల్గొన్నారు

## అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటాం : జిల్లా ఎస్పి రితి రాజ్



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, కోదండాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ చెన్నకేశవులు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో హైదారాబాద్‌లోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం రోజున మరణించడం జరిగింది. వీరి కుటుంబానికి శనివారం లింగన్వాయి గ్రామంలో ఎస్పీ రితిరాజ్, ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదండపురం ఎస్సై స్వాతి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేసినారు తన చేతుల మీదుగా అంత్యక్రియ ఖర్చులకు గాను 20,000/- రూపాయల నగదును అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ సతీమణి చెన్నమ్మ ను ఎస్సై ఓదారుస్తూ తనకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బీచుపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన బీచుపల్లి లో హనుమాన్ జయంతిఉత్సవాలు ఘనంగా నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అంజన్నను దర్శించుకున్నారు ఆంజనేయ స్వామి యొక్క జన్మదినం పురస్కరించుకొని తమలపాకు పైన ఆంజనేయస్వామి చిత్రాన్ని చిత్రించిన చిత్ర కళాకారుడు పార్థసారథి ని పలువురు ప్రశంసించారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన వెంటకేశ్వర్ రెడ్డి, ఏఎస్సై పానగల్ పీఎస్ ,ఎస్. గోపాలరెడ్డి,ఏఎస్సై మదనాపూర్ పీఎస్, ఎం.చెన్నయ్య,హెడ్ కానిస్టేబుల్ పెద్దమందడి పీఎస్ లను శనివారం జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఎస్పీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. గత 35 సంవత్సరాల 4 నెలల 27రోజులు క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన పోలీస్ అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆమె కోరారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్మెంట్ పొందిన వారి కుటుంబ సభ్యులు, అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి , డీఎస్పీ జె.వెంకటేశ్వరరావు , రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల మూడు తారీకు మక్తల్‌లో సైకిలింగ్ పోటీలు



**మక్తల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సైకిలింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి, విజయ్ కాంతారావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3 న ప్రపంచ సైకిల్ దినోత్సవ సందర్భంగా, నారాయణపేట జిల్లాలోని 14 ,16 ,18 సంవత్సరాలలోపు బాల బాలికలకు జిల్లాస్థాయి10 కి.మీ రోడ్ స్పీడ్ సైకిలింగ్ పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారిని జూన్ చివరి వారంలో కరీంనగర్ లో జరుగు రాష్ట్రస్థాయి సైకిలింగ్ పోటీలకు పంపుతామని జిల్లా సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం శనివారము విలేకరుల సమావేశంలో తెలిపారు. జిల్లాస్థాయి సైకిలింగ్ పోటీలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభిస్తారని బి.గోపాలం తెలిపారు. నారాయణపేట జిల్లాలోని ఆసక్తిగల విద్యార్థులు తమ ఆధార్ కార్డుతో, స్వంత సైకిల్ తో, హెల్మెట్ తో , క్రీడా దుస్తులు ధరించి ఈ నెల 3 న ఉదయము 7 గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో రిపోర్టు చేయాలని. సైకిలింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు మెమొంటోలు, మెడల్స్ ను అందజేస్తామని ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు .ఈ కార్యక్రమంలో సైకిలింగ్ జిల్లా కోశాధికారి పి ఈ టి.బి. రూప నిర్వహణ కార్యదర్శులు, పీఈటీలు సి .అరేష్, ఎస్. రమేష్ ,వి .శివశంకర్ ,బి. దామోదర్ పాల్గొన్నారు .మిగతా వివరాలకు 77 02 71 31 39 ను సంప్రదించగలరు.

## ఖరీఫ్ విత్తన వివరాలను వెల్లడించాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చంద్రయ్య



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు అందుబాటులో ఉన్న విత్తన వివరాలను రైతులకు వెల్లడించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జె చంద్రయ్య జిల్లా కలెక్టర్ ను, జిల్లా వ్యవసాయ అధికారిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో పత్తి విత్తనాల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆ ప్రభావం జిల్లా రైతులపై ఉందన్నారు. రైతులు వరి, వేరుశనగ ,మొక్కజొన్న ఆముదం, పత్తి, కంది తదితర పంటలు సాగు చేస్తానన్నారు. రోహిణి కార్తె రావటంతో బోర్ల కింద వరి నార్లు పోసుకునేందుకు రైతులు సిద్ధమవుతున్నారన్నారు. జిల్లాలో రైతులు ఏ ఏ పంటలు ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారు, ఎంత విత్తనం అవసరం, ప్రస్తుతం అందుబాటులో ఉన్న విత్తనం ఎంత అన్న వివరాలు ప్రకటించాలన్నారు. విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిస్తే రైతుల్లో ఆందోళన ఉండదన్నారు. కృత్రిమ కొరత సృష్టించి విత్తన డీలర్లు, వ్యాపారులు అధిక ధరకు రైతులకు అంటగట్టే ప్రమాదం తప్పుతుందన్నారు. నకిలీ, కల్తీ, విత్తనాలు నానాటికి పెరుగుతున్నాయని రైతులు నష్టపోతునే ఉన్నారన్నారు. మండల వ్యవసాయ అధికారులు, ఏ ఈ ఓ లు, ఎమ్మార్వోలు ప్రతినిత్యం విత్తన దుకాణాలను తనిఖీ చేయాలన్నారు. విత్తనాలను అధిక ధరకు విక్రయించకుండా షాపుల వద్ద ధరలను నోటీసు బోర్డులపై పెట్టేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ, కల్తీ విత్తనాల అమ్మకం దారులు, బ్లాక్ మార్కెటీర్లపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. పచ్చిరొట్ట ఎరువు కోసం జీలుగా, జనుము, పెసర విత్తనాలను 60 శాతం సబ్సిడీపై ఇస్తున్నామని చెబుతున్నారని జీలగ తప్ప ఇతర విత్తనాలు ఇవ్వటం లేదన్నారు. రైతుల డిమాండ్‌కు తగ్గ పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేయాలని కోరారు. విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతుల సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ గోపాల్పేట మండల మాజీ కార్యదర్శి శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి : పియుజేపిసి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రం సిద్ధించి దశాబ్ద కాలం అవుతున్న సందర్భంగా రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1660 మంది ఒప్పంద అధ్యాపకులను వెంటనే క్రమబద్ధీకరించాలని శనివారం పాలమూరు యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ఒప్పందాధ్యాపకులు నినాదాలు చేశారు. గత ప్రభుత్వము జూనియర్ కళాశాల లెక్చరర్లు, డిగ్రీ కళాశాల లెక్చరర్లు మరియు పాలిటెక్నిక్ లెక్చరర్స్ ని మాత్రమే పరిగణలోకి తీసుకొని యూనివర్సిటీ అధ్యాపకులను విస్మరించారు. 20 ఏళ్లకు పైగా వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత విద్య నాణ్యతను కాపాడుతూ వస్తున్న ఒప్పంద అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని పియుజేపిసి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సెట్, నెట్,పిహెచ్డి పిడిఎఫ్ అర్హతలు ఉన్న యూనివర్సిటీ అధ్యాపకులను కాంగ్రెస్ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని, తద్వారానాక్‌లో మంచి గ్రేడ్ సాధించి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టాలని, పరిశోధనలను ప్రోత్సహించాలని కోరారు. వివిధ రకాలైన పరిశోధనలకు గ్రాంట్స్ రావాలంటే ఒప్పంద అధ్యాపకుల క్రమబద్ధీకరణ చాలా అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్జున్ కుమార్, డాక్టర్ విజయభాస్కర్, సురేష్, గాలెన్న,రంగప్ప, వెంకటేష్, డాక్టర్ పుట్ట శ్రీనివాసులు, గౌస్ మొయిండ్దీన్, డాక్టర్ ఈశ్వర్ కుమార్ ,డాక్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చిటుక రోగం నివారణకు టీకా



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తుమ్మాజిపల్లె లో శని వారం 781 గొర్రెలు, 41 మేకల కు పశు సంవర్ధక శాఖ సిబ్బంది చిటుక రోగం నివారణ టీకాలు చేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ వర్షాలు కురి సే కాలం ముందస్తు గా కాపరులు జీవాలకు తప్పకుండా టీకాలు చేయించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది %జశ్రీశ్రీ% ప్రసాద్, %శ్రీయ్% లతీఫ్, %శ్రీం% రవి, వెంకటమ్మ, కృష్ణ పాల్గొన్నారు

## ఆశాలకు నష్టం కలిగించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలి



**పానగల్ (మేజర్ న్యూస్):** ఆశాకార్యకర్తలకు నష్టం కలిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలు పెట్టే విధానాన్ని వెంటనే మానుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీహరినాథ్‌రెడ్డికి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా తాము సమ్మె చేపడుతున్న సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం మంజూరు చేయాలని, ఆశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు అలివేల లక్ష్మి సువర్ణ ఆశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రదాత కీ.శే. ఆర్. వేణుగోపాలరెడ్డి సంతాప సభ



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్ పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాలు నందు విద్యా ప్రదాత, నిరాడంబర నిస్వార్ధ ప్రకృతి ఆరాధ్యులు,నేషనల్ హై స్కూల్ మాజీ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ కీ.శే.ఆర్. వేణుగోపాల్ రెడ్డి సేవలను స్మరించుకుని వారికి నివాళులు అర్పించుకొనుటకు సంతాప సభ ఏర్పాటు చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్లాఖాన్ తెలిపారు. అయన నేషనల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ గా, కరస్పాండెంట్ గా, జాతీయ విద్యా సంఘం అధ్యక్షులుగా వివిధ హోదాలలో ఐదు దశాబ్దాలు విశిష్ట సేవలు అందించిన వేణుగోపాల్ రెడ్డి (98) గత నెల 23న హైదరాబాదులో పరమపదించినరని, వారు నేషనల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ గా ఎంతో నిబద్ధత కలిగిన ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ, వేల మందికి విద్య దానం చేసినటువంటి ఆచార్య దేవులని, ప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని స్వీకరిస్తూ ఎందరికో ఆదర్శప్రాయులైనారని తెలిపారు. కుమ్మెర సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రజాసేవ చేసిన నాయకులని తెలిపారు. అటువంటి మహనీ యుని స్మరించుకొనుటకు నేషనల్ హై స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది ఏర్పాటు చేసిన సంతాప సభలో పాఠశాల పూర్వ విద్యార్థులు, వారి అభిమానులు పాల్గొని వారికి నివాళులుఅర్పించగలరని అబ్దుల్లాఖాన్ తెలిపారు.

## ఫర్టిలైజర్ దుకాణాలపై అధికారుల తనిఖీలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో శనివారం సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, మండల వ్యవసాయ అధికారిని శ్రీలత ఫర్టిలైజర్స్ దుకాణాలపై తనిఖీలు చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. సీఐ నాగార్జున మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేసేటప్పుడుతప్పనిసరిగారసీదు తీసుకోవాలని సూచించారు, సూచిక బోర్డుపై ధరల వివరాలు, స్టాక్ వివరాలు ఉంచాలని ఫర్టిలైజర్ యజమానులకు సూచనలు చేశారు, వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మ్యాకల రాజేందర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కల్వకుర్తి పట్టణానికి చెందిన మ్యాకల రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవనంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కమిటీ ని ఎన్నుకున్నట్లు రాజేందర్ తెలిపారు, పద్మశాలిల సమస్యలపై తన వంతుగా పాటుపడతానని రాజేందర్ పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అనంతరం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# తల్లిదండ్రుల ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

- ఓటమి గెలుపుకు నాంది కావాలి - క్రీడలతో పాటు విద్యలో రాణించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలి
- తూడి వెంకటమ్మ - సాయిరెడ్డిల స్మారక క్రికెట్ టౌర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో
- కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కర్త తూడి శ్రీనివాస్ రెడ్డి
- ఉమ్మడి జిల్లా క్రికెట్ టౌర్నమెంట్‌లో విన్నర్‌గా పెద్దమందడి, రన్నర్‌గా అడ్డాకుల జట్టు





**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** యువత తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని , ఓటమి గెలుపుకు నాంది కావాలని పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మే 23వ తేదీన మద్దిగట్ల గ్రామంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి, తూడి ప్రభాకర్ రెడ్డిల తల్లిదండ్రులైన తూడి వెంకటమ్మ, తూడి సాయిరెడ్డిల స్మారకార్థం ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టౌర్నమెంట్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ టౌర్నమెంట్‌లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 36 జట్లు పాల్గొన్నాయి. శనివారం ఫైనల్ మ్యాచ్‌లో పెద్దమందడి – అడ్డాకుల జట్లు పోటీ పడగా మొదటగా బ్యాటింగ్ ఎంచుకున్న పెద్దమందడి జట్టు 15 ఓవర్లలో 133 పరుగులు చేయగా , రెండవ స్థానంలో బ్యాటింగ్ చేసిన అడ్డాకుల జట్టు 22 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. శనివారం సాయంత్రం తూడి శ్రీనివాస్ రెడ్డి ప్రథమ స్థానంలో గెలుపొందిన పెద్దమందడి జట్టుకు రూ.50వేల నగదుతో పాటు షీల్డ్‌ను బహుకరించారు. అలాగే రెండవ స్థానంలో గెలుపొందిన అడ్డాకుల జట్టుకు రూ.30వేల నగదుతో పాటు షీల్డ్‌ను అందజేశారు. ప్లేయర్ ప్లే జట్టుగా కానాయపల్లి జట్టుకు షీల్డ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తూడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులు, యువత క్రీడలతో పాటు విద్యలో రాణించి భవిష్యత్తులో అత్యున్నత స్థాయిలో స్థిరపడి ఇటు తల్లిదండ్రులకు, ఇటు పుట్టి పెరిగిన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన సూచించారు. యువత మేధావులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖిల్లాఘణపురం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సాయిచరణ్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, మంగంపల్లి రాఘవేందర్ శెట్టి, పెద్దమందడి, మద్దిగట్ల, వెల్టూరు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీ వెంకటస్వామి, పుట్టమోని నారాయణ, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, చాపల సత్యారెడ్డి, రాంచంద్రయ్య గౌడ్, రాఘవేందర్, కేశవులు గౌడ్, మద్దిగట్ల వివేకానంద యువజన సంఘం సభ్యులు నాగేష్ యాదవ్, ఖాజా మైనోద్దిన్, బాలకృష్ణ, పరమేష్ యాదవ్, వంశీనాథ్ గౌడ్, రాములు యాదవ్, బాబు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపురంలో అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి





**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మండలం కిష్టాపూరం గ్రామం లో శనివారం ఉదయము 7 గంటలకు గ్రామములో ఒక ఇంటి నుండి ఒక బిందె నీళ్లు రాగి,మట్టి కలశాలతో శ్రీ ఆంజనేయ స్వామి వారికి అభిషేకానికి నీళ్లు తీసుకువచ్చి గంగాభిషేకము పంచామృత అభిషేకము తమలపాకుల ఆకు పూజ స్వామివారికి పుష్పాలతో సుందరంగా అలంకరించి జయంతి వేడుకలు ఆధ్యాత్మిక పండగ వాతావరణం మధ్య ఘనంగా జరుపుకున్నారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయము నుండి ఊరి పురవాడల గుండా వెంకటాపురం స్టేజి వరకు సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవం విగ్రహమూర్తులను ఊరేగింపుగా శ్రీరామ నామాన్ని పలుకుతూ గుడికి చేరుకున్నారు.విధీవాడలలో ఊరేగింపుగా వచ్చే ఉత్సవ విగ్రహాలకు భక్తులు టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుర్వ బి కె. శ్రీనివాసులు, జర్నలిస్ట్ కె.రాజు, కుర్వ ఉరుకుందు, కుమ్మరి ఉరుకుందు, కుమ్మరి కృష్ణ, బజరంగ దళ్ యూత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్



వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, యంసిఎచ్‌లో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్వైజర్ కార్మికులకు చెల్లించాల్సిన మూడు నెలల పెండింగ్ వేతనం చెల్లించకుండా అంబియన్స్ ఏజెన్సీ అక్రమాలపై జరుగుతున్న విచారణ పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి బృందం జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య భద్రత పేషెంట్ కేర్, సూపర్వైజర్ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ నరేష్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ....ఆసుపత్రి కార్మికులకు సకాలంలో వేతనాలు అందించడంలో అంబియన్స్ ఏజెన్సీ నిర్వాహకులు తీవ్రమైన నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరిస్తూ కార్మికులను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్మికులు వేతనాలు చెల్లించాలని ఇప్పటికే అనేక పర్యాయాలు ఏజెన్సీ నిర్వాహకులకు మొరపెట్టుకున్న ఫలితం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళితే అంబియన్స్ ఏజెన్సీ అక్రమాలపై విచారణ జరుగుతున్నదని కొంత ఓపిక పట్టాలని అడిగిన ప్రతిసారి అంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోరి ఏప్రిల్ నెల వరకు వేతన బడ్జెట్ విడుదల చేసిన ఆసుపత్రి కార్మికులను పస్తులు తప్పడం లేదని వాపోయారు. ఏజెన్సీ పై జరుగుతున్న అధికారుల విచారణకు సహకరిస్తామని కానీ మూడు నెలలుగా వేతనాలు లేకపోవడంతో ఇంటి అద్దెలు ,నెలవారి ఈఎంఐ లు, ఈనెల 12 నుంచి విద్యాసంస్థలు ప్రారంభమవుతున్నాయని పిల్లల ఫీజులకు కార్మికులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని, మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రమేష్, ఏఐటియుసి నాయకులు చంద్రయ్య, వరుణ్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**వంగూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం లో శనివారం హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతిసందర్భంగా ఆలయాన్ని పచ్చటి తోరణాలు కాషాయపు జెండాలతో అలంకరించారు. ఉదయకాలములో పంచామృత అభిషేకం తమలపాత్ర ఆకు పూజ సింధూర పూజలు శాస్త్రక్తంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో అష్టోత్తర పూజ మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన స్వామివారికి అభిషేకము సామూహికంగా భక్తులచే నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో భక్తులందరూ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఆంజనేయస్వామి అత్యంత శక్తివంతుడని భక్తుల కోరికలు శీఘ్రంగా నెరవేరుస్తాడని భక్తుల నమ్మకం. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం పల్లకి సేవ తోపాటు ఆంజనేయస్వామి విగ్రహ ఊరేగింపును నిర్వహించారు. కార్యక్రమంలో విష్ణుమూర్తి యాదగిరిరావు యాదగిరి భూషణం వెంకటేష్ నామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

**చారకొండ మేజర్ న్యూస్ :** మండలంలోని చారకొండ ,జూపల్లి, శాంతి గూడెం



తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఆంజనేయస్వామి ఆలయాల్లో యజ్ఞాలు, హెూమం అభిషేకాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శాంతి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో యజ్ఞాలు, హెూమం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు ఆయా గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్** మక్తల్ మండల పరిధిలోని లింగంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే శుక్రవారం పదవి విరమణ పొందిన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.చంద్రశేఖర్ ని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో, మక్తల్ కాంప్లెక్స్ పక్షాన కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు కలిసి వై.చంద్రశేఖర్ కి పూలమాలలు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అనిల్ గౌడ్ మాట్లాడుతూ... నిస్వార్ధంగా, లాభాపేక్ష లేకుండా, ప్రత్యక్షంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించే వాడు ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు మాత్రమేనని అన్నారు. ఒకవైపు ఉపాధ్యాయ వృత్తి, ఇంకో వైపు కుటుంబ బాధ్యతలు మోస్తూ రెండింటికి సమన్యాయం చేసిన వ్యక్తి వై.చంద్రశేఖర్ అని, దాదాపు మూడు దశాబ్దాలకు పైగా తన వృత్తి ధర్మాన్ని వృత్తిపట్ల నిబద్ధతను చూపుతూ ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్ది ప్రయోజనకరులగుటలో ఆయన సేవలు చిరస్మరణీయమని, భగవంతుడు భవిష్యత్తులో వై. చంద్రశేఖర్ కి ఆయురారోగ్యాలతో పాటు, అష్టైశ్వర్యాలు ప్రసాదించి, సుఖమయ జీవితాన్ని గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలములోని అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా,రాష్ట్ర బాధ్యులు, ఉపాధ్యాయ మిత్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు సకాలంలో అందించాలి




**మాగనూరు మేజర్ న్యూస్:** 2024 ఖరీఫ్ సీజన్ కు అవసరమైన నాణ్యమైన విత్తనాలు ఎరువులు యాభై శాతం సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేయాలని మాగనూరు తహసిల్దార్ కార్యాలయంలో అఖిల భారత ప్రగతిల రైతు సంఘం ఆధ్వర్యంలో సర్వేర్ జయశంకర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతుల తమ పొలాలను చదును చేసి విత్తనాలు వేసుకునుటకు సిద్ధంగా ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు వ్యవసాయ పరికరాలు 50% సబ్సిడీపై ఇవ్వాలి దళిత గిరిజన సన్న కారు రైతులకు ఉచితంగా ఇవ్వాలి పచ్చ రొట్టె విత్తనాలకు సంబంధించి జీలుగా జనుము విత్తనాలను రైతులకు సరిపడా పంపిణీ జరగడం లేదు వాటిని వెంటనే సమకూర్చాలి పంట బీమా అమలు చేస్తూ దానికి అవసరమైన ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి పంటల నష్టాన్ని గ్రామ యూనిట్ గా పంట నష్టాన్ని పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలి రైతులకు రెండు లక్షల రుణమాఫీ కుటుంబ యూనిట్ గా తీసుకునే విధంగా ప్రచారం జరుగుతుంది అలా కాకుండా గత వైఎస్ ప్రభుత్వం మాదిరిగా రైతు యూనిట్ గా తీసుకొని ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేసి కొత్త రుణాలని రైతులకు అందించాలి రైతులు పండించిన సన్న దొడ్డు రకాల వడ్లకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలి స్వామినాథన్ సిఫార్సులకు అనుగుణంగా రైతుల పండించిన పంటను అన్నిటికీ పెట్టుబడిపై యాభై శాతం కలిపి ధరలు నిర్ణయించి మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని చేసి అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నది అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకుడు వెంకటేష్ మండల నాయకుడు రాజు పివైఎల్ జిల్లా నాయకులు మల్లేశ్ వర్క్ మల్లెపల్లి శీను ఎర్ర అంజప్ప తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు, తస్మాత్ జాగ్రత్త

### - లోన్ ఆప్స్ ద్వారా అప్పు... మీ ప్రాణాలకు ముప్పు. - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

### - ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి



**నారాయణపేట మేజర్ న్యూస్:** సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అవి: అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టకండి మీరు పెట్టుబడి పెట్టండి మరియు మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరితమైనదని గ్రహించండి. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించండి. పే ఆప్స్ లో రివార్డ్ లు వచ్చినవి ఈ రోజే ఆక్ట్ వేట్ చేసుకోండి అంటే ఆన్లైన్ మోసం అని తెలుసుకోండి, ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇన్స్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము ,ఫోటోలు పంపిస్తాం ,యు ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని, బ్యాంక్ డైటిల్స్, ఓటీపి, పిన్ నెంబర్ చెప్పాలని సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ప్రజలు మీరు జాగ్రత్తగా ఉండండి తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించండి అని ఎస్పీ కోరారు.

## ఆశాలకు పరీక్ష నిర్వహించే ఆలోచనలను ప్రభుత్వం విరమించుకోవాలి

### - సిఐటియు యూనియన్ జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** గత 15,20 ఏళ్లుగా ఆశ వర్కర్స్ గ్రామాల్లో,పట్టణాల్లో గర్భిణీలకు,పిల్లలకు అనేక సేవలందిస్తూ,ప్రభుత్వం నిర్వహించే వ్యాక్సిన్ కార్యక్రమం,టిబి సర్వే, లెప్రసి సర్వే, బిఎల్ఓ డ్యూటీలు తదితర అనేక పనులు చేస్తూ కనీస వేతనానికి నోచుకోకుండా పనిచేస్తున్నారు అని పనికి తగ్గ పారితోషకం అంటూ చేస్తున్న అన్ని పనులకు పారితోషకం ఇవ్వకుండా ఆశాలను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆశాలు ఎదుర్కొంటున్న సమస్యలపై శనివారం రోజు కర్ని మెడికల్ అధికారికి సిఐటియు యూనియన్ జిల్లా కో కన్వీనర్ గోవిందరాజ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆశాలను ఇబ్బందులకు గురి చేసే పరీక్ష విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆశల పెండింగ్ బిల్లులన్నిటిని వెంటనే చెల్లించాలని పనిబారం తగ్గించాలని,ఫిక్స్ వేతనం అమలు చేయాలని గోవిందరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలోఆశ వర్కర్స్ యూనియన్ పి.హెచ్.సి నాయకులు గోవిందమ్మ అమీనా బేగం ఇందిరమ్మ సుజాత లక్ష్మి సావిత్రమ్మ అనిత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైల్వే గేట్ మరమ్మత్ రాకపోగా నిలిపివేత




**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి గ్రామ సమీపంలోని రైల్వే గేట్ పనులు మరమ్మత్తులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందికి గురవుతున్నారు. దీంతో బస్సులు, లారీలు, ఆటోలు ఆగిపోయాయి. ఈ సందర్భంగా ఆటోలు, బైకులు, గోపన్ పల్లి వైపు దారి మళ్లించడం జరిగింది. తక్షణమే సంబంధిత రైల్వే అధికారులు స్పందించి, మరమ్మత్తులు శరవేగంగా నిర్వహించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర సెక్రెటరీగా నాగుల వెంకటేశ్వర్లు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పద్మశాలి సంఘం రాష్ట్ర సెక్రెటరీ గా కల్వకుర్తి పట్టణానికి చెందిన నాగుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం కల్వకుర్తి పట్టణం లోని పద్మశాలి భవనం లో నాగుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కమిటీ ని ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా నాగుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పద్మశాలీల బలోపేతమే లక్ష్యంగా, వారి సమస్యలపై నిరంతరం పోరాడుతానని పేర్కొన్నారు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కమర్థాపు మురళీ, రామచందర్ రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు వివరించారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## రామాలయం హుండీ లెక్కింపు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయం హుండీ డబ్బులు శనివారం లెక్కింపు చేశారు ఈ ఏడాది 25 వేల ఎనిమిది వందల రూపాయలు ఆదాయం వచ్చిందని ఈవో రామేశ్వర్ శర్మ తెలిపారు లెక్కింపు కార్యక్రమంలో ఆలయ పూజారి రంగాచారి జూనియర్ అసిస్టెంట్ నాగేష్ మండల వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ కొంకి రమేష్ ధన్వాడ నాగరాజు లంబాడి కృష్ణయ్య కొంకలి గోపాల్ పార్థసారథి హోటల్ కోదండం శివయ్య తదితరులున్నారు

## ఎర్రవల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### - నలుగురు దుర్మరణం - మరో ముగ్గురికి తీవ్ర గాయాలు







**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి వద్ద శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఏపీ 29జి 5553 నంబర్ గల స్కార్పియో వాహనం కర్నూలు వైపు నుండి హైదరాబాద్ వెళుతూ ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు, ఒక బాలుడు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్కార్పియో వాహనంలో ప్రయాణిస్తున్న వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు వారి స్వస్థలం ఆర్లగడ్డ, కానీ హైదరాబాదులో పని చేసుకునేవారు తమ గత మూడు రోజుల క్రితం ఆళ్లగడ్డలో ఫంక్షన్ ఉన్న సందర్భంగా ఆ కార్యక్రమం పాల్గొని తిరిగి ప్రయాణంలో ఎర్రవల్లి చౌరస్తాలో లారీ రూపంలో మృత్యువు కబలించింది... మృతులు వెంకటేష్ (స్కార్పియో డ్రైవర్), వెంకటేష్(37) భార్య పుష్ప(35), వెంకటేష్ తల్లి లత(55), వెంకటేష్ చెల్లెలు కుమారుడు ఆదిత్య(6) అక్కడికక్కడే మృతి, గాయపడిన వారు వెంకటేష్ కూతురు తరుణి(9), కుమారుడు నందు(6) వెంకటేష్ అక్క కవిత(38) గాయపడ్డారు గాయపడ్డ వారిని ఎర్రవల్లి ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు హుటాహుటిన అంబులెన్స్‌లో కర్నూలు ఆసుపత్రికి తరలించారు.

## విద్యుత్ దీపాలతో ముస్తాబైన కార్యాలయాలు

**నారాయణపేట టౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబయ్యాయి. ఆదివారం ఉత్సవాల్లో భాగంగా జాతీయ జెండాను ఎగుర వేయనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను శనివారం ముస్తాబు చేశారు. నారాయణ పేట జిల్లా కలెక్టర్, ఎస్పీ, కార్యాలయాలు బాలల, మహిళల సంక్షేమ, బీసీ అభివృద్ధి సంక్షేమ అలాగే జిల్లా కేంద్రం లోని వివిధ కార్యాలయాలు రంగురంగుల విద్యుత్‌దీపాలతోఅధికారులు,సిబ్బంది అలంకరించారు.

# అంగరంగ వైభవంగా రథోత్సవం బొడ్రాయి బోనాలు





**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి జాతర ఉత్సవాలు గత మూడు రోజుల నుండి కొనసాగుతుంది. శుక్రవారం నాడు తెల్లవారుజామున4.10కు స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా వందలాది మంది భక్తులు జై హనుమాన్ అనే నినాదలతో గాదిర్యాల్ 7 గంటల వరకు కొనసాగింది. అనంతరం స్వామివారికి 108 కళాశాలలో అభిషేకం చేశారు. అనంతరం పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భక్తి శ్రద్ధతో నిర్వహించారు అనంతరం స్వామివారి పల్లకి సేవ బొడ్రాయి బోనాలకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు రథోత్సవానికి పాల్గొన్న ప్రత్యేక పూజలు గ్రామంలో ఆంజనేయస్వామి మహిమగల దేవుడు అన్నారు ఇక్కడికి అనేక ప్రాంతాల నుండి ఎంతోమంది రావడం భక్తులు నమ్మకం అనవైతిగా అవుతుంది అన్నారు. దేవాలయ అభివృద్ధి చేస్తున్న కృషి ఎంతో అభినందనీయం అన్నారు దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా ఆలయం తరపున ఎమ్మెల్యేకు ఘనంగా సన్మా ఈ కార్యక్రమంలో కమతం శ్రీనివాస్ రెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి. మండల అధ్యక్షులు కే ఎమ్ నారాయణ. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాఘవేందర్ రెడ్డి. ఎంపిటిసి కోట్ల రాములమ్మ. మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి. ఉపసర్పంచ్ రామకృష్ణ. గొల్ల గోపాల్. దేవనోల్ల హనుమయ్య. రాములు ఆలయ కమిటీ చైర్మన్ అంజనా చారి. గోపాల్ రెడ్డి. శంకరయ్య. చౌదరి నారాయణ. పాల్గొన్నారు

## వనపర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పూరి సురేష్ శెట్టికి ఘన సన్మానం



**వనపర్తి రాజీవ్ చౌక్ , మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు పూరి సురేష్ శెట్టి డాక్టరేట్ పొందిన సందర్భంగా శనివారం వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంబటి స్వామి, పూదురు పవన్‌కుమార్‌లు మాట్లాడుతూ సురేష్ శెట్టి కరోనా కాలంలో ఆయన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా కరోనా పేషెంట్స్ దగ్గరికి వెళ్లి మాస్కులు, అన్నదానం, శానిటైజర్లు ఉచితంగా పంపిణీ చేశారని వారు తెలిపారు. కృష్ణపట్నం ఆనందయ్య మందును, నిత్యవసర వస్తువులు, పలు రకాల సేవా కార్యక్రమాలు శ్రీ వాసవి సేవా సమితి, వాసవి క్లబ్ ద్వారా సేవలు అందించారని వారు వెల్లడించారు. ఆయన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా తమిళనాడులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ పట్టా ఇచ్చి ఆయనను ఘనం సత్కరించారని వారు పేర్కొన్నారు.పూరి సురేష్ శెట్టి నిత్యం ప్రజా సేవలో ఉండటం గర్వకారణమని వారు కొనియాడారు. పూరి సురేష్ శెట్టి వనపర్తి ప్రెస్ క్లబ్ కు గౌరవ సలహా దారులుగా సేవలు అందిస్తున్నారని వారు తెలిపారు. భవిష్యత్తు లో ఆయన మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గంధం రవి, కాటేపాగ ఉస్సేన్, కానమోని ఆంజనేయులు, కార్యదర్శి కడమంచి శేఖర్, సాయి రాం తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### - అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్






**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఈనెల 3వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ ఆదేశించారు. శనివారం ఉదయం వనపర్తి లోని అనూస్ అకాడమి ఉన్నత పాఠశాల, చాణక్య ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. బెంచీలు, సీటింగ్ అరేంజ్‌మెంట్, సి.సి. కెమెరాలు, మరుగుదొడ్లు, తాగు నీరు వంటి మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు : పద్మన్నపల్లిలో ప్రథమ వార్షికోత్సవ పూజలు



**లింగాల ,మేజర్ న్యూస్:** భక్తికి, మనోబలానికి, జ్ఞానానికి సంకేతంగా హనుమంతుడిని స్మరించుకుంటూ హనుమాన్ జయంతి వేడుకలను మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం వై భావంగా నిర్వహించారు. మండల పరిధిలోని పద్మన్న పల్లి గ్రామంలో ఆంజనేయ ఆలయం నిర్మించి ఏడాది కావడంతో ప్రథమ వార్షికోత్సవ పూజలతో పాటు హనుమాన్ జయంతి వేడుకలను సాంప్రదాయ బద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఫలాలు ,పుష్పాలను సమర్పించి వాయు పుత్రుడిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.వేకువ జాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు రామాచార్యులు, సుదర్శన చార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు,నివేదనలు, తమలపాకులతో ప్రత్యేక పూజలు, 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. గ్రామం సస్యశ్యామలంగ ఉండాలని కోరుతూ వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య హోమాన్ని నిర్వహించారు. శ్రీరాముని నమ్మిన బంటు అయిన హనుమంతుని ఆరాధిస్తూ ఆలయ ప్రాంగణంలో రామనామ జపంతో మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాజు, మాజీ సర్పంచ్ దేవి సేవ్య నాయక్, చిత్రసేనారెడ్డి, శంకర్, శ్రీనివాసులు, చంద్రు రామచందర్, తిరుపతమ్మ, శ్రీనివాసులు, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క చిన్నారి వాక్సిన్ వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలి

**- జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్**



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్క చిన్నారి వ్యాక్సినేషన్ వివరాలను ఆన్లైన్లో చేర్చాలని ఇమ్మునైజేషన్ అధికారి డా రవి కుమార్ నాయక్ తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని ఏ. సబ్ సెంటర్ మరియు ఇండబెట్ల, చర్ల ఇటిక్యాల, చర్ల తిర్మాలపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న వాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు తమ పరిధిలోనీ వ్యాక్సిన్ డ్యూ లిస్ట్ లో ఉన్న ప్రతి ఒక్క చిన్నారిని వాక్సిన్ సెంటర్ కు తీసుకొచ్చి వాక్సిన్ వేయించాలని సూచించారు. వాక్సిన్ వేయించిన చిన్నారులందరి వివరాలను ఎప్పటికప్పుడు యూ విన్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, ఏ.ఎన్.ఎమ్.లు, కవిత, కవితా రాణి , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తన డీలర్ల దుకాణాలను తనిఖీ చేసిన ఏవో



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలోని ఏదుల గోపాలపేట గ్రామాల్లో విత్తన డీలర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది విత్తన డీలర్లకు వాళ్ళ సూచనలు చేశారు రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని కల్తీ నకిలీ విత్తనాలు అమ్మ రాదని విత్తనాలు తీసుకున్న రైతులకు కచ్చితంగా బిల్లు రసీదు ఇవ్వాలని ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువగా విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని కృతిమ విత్తనాల కొరత రైతులకు సృష్టించరాదు అని లేబుల్ ప్యాకింగ్ లేని విత్తనాలు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బిటి- 3 పత్తి విత్తనాలు అమ్మ వద్దని వివరించారు. ఏఎస్ఐ రాములు మండల ఆర్ ఐ యాదయ్య లు ఉన్నారు

## నక్షబాట కబ్జా చేశారని తాహాసిల్దార్‌కు ఫిర్యాదు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని రఘుపతి పేట రోడ్డులో గల ప్రధాన రహదారి పక్కన 760 సర్వే నెంబర్ లో వెంచర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ వెంచర్ ఆనుకుని ఉన్న 60 ఫీట్ల నక్ష బాటను వెంచర్ నిర్వాహకులు కబ్జా చేశారని ఏడవ వార్డు కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు శనివారం తాహాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కవితకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా వెంచర్ చేసిన భూమి సర్వే చేసిన సర్వేయర్ కూడా నిబంధనలు పాటించలేదని శ్రీనివాసులు ఫిర్యాదులో తెలిపారు, భూ సర్వే రిపోర్టును మళ్లీ పరిశీలించాలని అధికారులను కోరారు, వెంచర్ నిర్వాహకులు ప్రధాన రహదారిని సైతం ఆక్రమించుకున్నట్లు శ్రీనివాసులు ఆరోపించారు, ఈ వెంచర్ పై ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులకు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు, వెంచర్ మీదుగా పారుతున్న కుమ్మరి కుంట చెక్ డ్యాం కాలువను వెంచర్ లో కలుపుకున్నారని తెలిపారు, ఈ వెంచర్ పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తానని కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు పేర్కొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు

**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** గ్రామాలలో ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అంజన్నను దర్శించుకుని .మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. సాయంకాలం గ్రామంలో పురవీధుల గుండా ఆంజనేయస్వామి చిత్రపటాన్ని ఊరేగింపుగా బ్యాండ్ వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించార.

# లెక్కింపు సిబ్బంది విధులు సజావుగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్**

**- కౌంటింగ్ సిబ్బందికి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శిక్షణ**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జూన్ 4 నిర్వహించే మహబూబ్ నగర్ లోక్ సభ నియోజకవర్గ కౌంటింగ్ ఎన్నికల నిబంధనల ననుసరించి లెక్కింపు సిబ్బంది విధులు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు సోమవారం మహబూబ్ నగర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించే కౌంటింగ్ సుపర్ వైజర్ లు,కౌంటింగ్ అసిస్టెంట్ లు,మైక్రో ఆబ్జర్వర్‌లకు కౌంటింగ్ నిర్వహణ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ సిబ్బంది విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల్లోకి ఉదయం ఆరు గంటలకే చేరుకొని తమ తమ టేబుళ్లవద్ద హాజరు కావాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో అనధికార వ్యక్తులు అనుమతించబడరని, ప్రతీ ఒక్కరు ఐడెంటిటీ కార్డు ధరించాలని అన్నారు. పోటీ అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది అందరూ కౌంటింగ్ హాల్ వద్దకు సకాలంలోకి చేరుకోవాలని తెలిపారు. లెక్కింపు సిబ్బంది గానీ, ఏజెంట్లు గానీ చరవాణి ఉపయోగించరాదని, సిబ్బందికి కావల్సిన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజక వర్గాలకు సంబంధించిన కౌంటింగ్ సిబ్బంది (కౌంటింగ్ సూపర్ వైజర్లు, సహాయకులు మరియు మైక్రో అబ్జర్వర్లకు) శిక్షణ ద్వారా అన్ని అంశాలు నేర్చుకోవాలని అన్నారు. అదనపు పాలనాధికారులు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావులు మాట్లాడుతూ కౌంటింగ్ సిబ్బంది ఈ.వి.యం కౌంటింగ్ పద్ధతులను తప్పక అనుసరించాలని అన్నారు. ఒక్కో కౌంటింగ్ హాల్ లో 14 టేబుళు ఏర్పాటు చేయబడుతాయని, ఒక్కో టేబుల్ కు ఒక సూపర్ వైజర్, ఇద్దరు సహాయకులు మరియు ఒక మైక్రో అబ్జర్వర్ ను నియమించడం జరుగుతుందని అన్నారు. సిబ్బంది కౌంటింగ్ విధి-విధానాలను తప్పక అవగతం చేసుకోవాలని అన్నారు. శిక్షణ నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ సిబ్బంది వివరాలు తెలిపారు. ఈ శిక్షణలో 75 మంది కౌంటింగ్ సూపర్ వైజర్లు, 86 మంది సహాయకులు మరియు 79 మంది మైక్రో అబ్జర్వర్లు, 12 మంది ట్యాబ్యులేషన్ సిబ్బంది పాల్గొన్నారని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, సహాయక రిటర్నింగ్ అధికారులు, డీఈఓ రవీందర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భాస్కర్, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్, శ్రీకాంత్ మరియు ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు

# కల్తీ విత్తనాలు అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తాం

**- అచ్చంపేట ఆర్డీవో మాధవి -అచ్చంపేటలో ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేసిన ఆర్డీవో**

**-ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా అమ్మితే చర్యలు తీసుకుంటాం - మండల వ్యవసాయాధికారి కృష్ణయ్య**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** కల్తీ విత్తనాలను అమ్మితే చట్టపరిధిలో కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఫర్టిలైజర్స్ సీడ్స్ యాజమానుల దుకాణ లైసెన్స్ లు రద్దు చేస్తామని అచ్చంపేట ఆర్డీవో మాధవి హెచ్చరించారు శనివారం ఉదయం అచ్చంపేట పట్టణంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్యతో కలిసి విత్తన దుకాణాలు,ట్రాన్స్పోర్ట్ కేంద్రాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు ప్రతి దుకాణంలో హెచ్ టి కాటన్ పరీక్షలు నిర్వహించారు.ఇన్వాయిస్ లు, లైసెన్స్ లు, బిల్ బుక్ లు, స్టాక్ రిజిస్టర్లు చెక్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలకు ఎలాంటి తావు ఇవ్వవద్దని సూచించారు.రైతులకు బిల్లులు ఇవ్వాలని, ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని సూచించారు రైతులు కూడా విత్తనాలు తీసుకునే సమయంలో తప్పని సరిగా రశీదులు తీసుకోవాలని ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే సమాచారం ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు పర్టీలైజర్స్ యాజమానులు ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా అమ్మితే లైసెన్స్ రద్దుతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు

## అంధుల ఆశ్రమ పాఠశాల మరియు కళాశాలలో అడ్మిషన్‌లు ప్రారంభం

**- ప్రిన్సిపాల్ ఓ.రాములు**

**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమశాఖ అద్వర్యంలో నడపబడుతున్న అంధుల ఆశ్రమ పాఠశాల, కళాశాల, మహబూబ్ నగర్ లో 2024-25 సంవత్సరం గాను మొదటి తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని అంధుల ఆశ్రమ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ ఒ. రాములు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు 6సం.ల నుండి 14 సం. వరకు వయస్సు కలిగిన 40 శాతం అంధత్వము కలిగి సర్టిఫికేట్ కలిగి అంధులైన విద్యార్థిని విద్యార్థులు వారి వారి వయస్సును బట్టి పాఠశాల కళాశాల వివిధ తరగతులలో చేరుటకు సీట్లు ఖాళీలు ఉన్నట్లు తెలియజేశారు. దరఖాస్తులు చేసుకున్న వారికి పాఠశాలలో అంధులైన విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత వసతి, భోజనము ఒక్కొక్క విద్యార్థికి నాలుగు జతల బట్టలు ప్రభుత్వము సమకూర్చు అన్నీ వసతులు ఉచితముగా కల్పించబడునని దరఖాస్తులు మహబూబ్ నగర్ లోని పిల్లలమర్రి రోడ్ ఉన్నటువంటి అంధుల ఆశ్రమ పాఠశాల , కళాశాల ప్రిన్సిపాల్ ని స్వయంగా గాని, ఫోన్ నంబర్ 9618243794 ద్వారా గాని సంప్రదించవచ్చని సూచించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పెదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456, 9440126456